క్లుప్తంగా

అనాథ మహిళకు అంతిమ సంస్కారాలు

మదనపల్లె సిటీ : మానవత్వం పరిమళించింది. మదనపల్లె జిల్లా ఆస్పత్రిలో కర్ణాటక రాష్ట్రం కేజీఎఫ్‌కు చెందిన తాయమ్మ(70) అనారోగ్యంతో మృతి చెందింది. దహన సంస్కారణలకు బంధువులు, మిత్రులు ఎవరు రాకపోవడంతో హెల్పింగ్‌మైండ్స్ సభ్యులు ముందుకు వచ్చారు. అంబులెన్స్ మాట్లాడి హిందూ శ్మశానవాటికకు తీసుకెళ్లారు. సంప్రదాయబద్ధంగా ఆమెకు అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో హెల్పింగ్‌మైండ్స్ వ్యవస్థాపకులు అబూబకర్‌సిద్ధిక్, సభ్యులు ఆనంద్, కిరణ్, ఖాజా, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు

మదనపల్లె సిటీ : ఏబీవీపీ, ఏపీయూఎస్ సంయుక్త ఆధ్వర్యంలో మే 1 నుంచి ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఏబీవీపీ రాష్ట్ర పాఠశాలల కన్వీనర్ సాయి హితేష్ తెలిపారు. సోమవారం స్థానిక ప్రశాంత్‌నగర్‌లోని వికాస్ జూనియర్ కాలేజీలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ అవకాశంను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 6301415138ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఏబీవీపీ పట్టణ ఉపాధ్యక్షులు కిషోర్, నగర కార్యదర్శి రాజు, తేజ, సాయి ప్రకాష్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

29 నుంచి వేసవి గ్రంథాలయ శిక్షణ శిబిరం

మదనపల్లె సిటీ : వేసవి శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 29 నుంచి వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు స్థానిక గ్రంథాలయాధికారి వసంతకుమారి తెలిపారు. ఉదయం 8 నుంచి 11 వరకు స్పోకెన్ ఇంగ్లీషు, మానవతా విలువలు, యోగ, భరతనాట్యం తదితర అంశాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. తల్లితండ్రులు పిల్లలను ప్రోత్సహించి వేసవి శిక్షణకు పంపాలన్నారు. ఆసక్తిగల పిల్లలు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. అవకాశంను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వెంకటేశ్వర్‌రెడ్డి సేవలు ఆదర్శనీయం

పీలేరు రూరల్ : పదవీ విరమణ పొందిన నారే వెంకటేశ్వర్‌రెడ్డి సేవలు ఆదర్శనీయమని ఎంఈవో పద్మావతి అన్నారు. మంగళవారం స్థానిక మెయిన్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోషియల్ ఉపాధ్యాయుడు నారే వెంకటేశ్వర్‌రెడ్డి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ వెంకటేశ్వర్‌రెడ్డి శేషజీవితం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సురేంద్రరెడ్డి, ఉపాధ్యాయులు ఫ్యారూఖాన్, రమేష్, రవి, జయపాల్, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

దోమలనివారణతోనే రోగాలు దూరం

పీలేరు : దోమలనివారణతోనే మలేరియ, విషజ్వరాల నుంచి విముక్తి సాధ్యమని మలేరియ సబ్ యూనిట్ అధికారి విద్యాసాగర్ అన్నారు. మంగళవారం పీలేరు టౌన్‌లోని సబ్‌జైలు, బాపూజీనగర్, పద్మావతి నగర్, ఆర్టీసి బస్టాండ్ సముదాయంలోని మురుగునీటి కాలువలలో మిలాథిన్ పిచికారి చేసి దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. మలేరియ వ్యాధిని కలిగించే ఆడ అనాఫిలస్ దోమల అంతంకోసం ప్రజలలో అవగాహన పెంచాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, ఆర్టీసి బస్టాండ్ మేనేజర్ బాబునాయక్, పర్యవేక్షకులుకుసుమ, ఏఎన్‌యం విజయకుమారి, లక్ష్మి, రెడ్డిరాణి, సిబ్బంది సౌజన్య, ఆయేష పాల్గొన్నారు.

మద్యం దుకాణాలలో అక్రమాలకు పాల్పడితే జైలుకే

పీలేరు : ప్రభుత్వ మద్యం దుకాణాలలో ఎలాంటి అక్రమాలకు పాల్పడినా సిబ్బంది జైలుకే అని జిల్లా ప్లెయింగ్ స్కాడ్ నోడల్‌అధికారి చంద్రనాయక్ హెచ్చరించారు. మంగళవారం పీలేరు పట్టణంలోని ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల దృష్ట్యా మద్యం నియంత్రణ కోసం మద్యం డిపోలతో పాటు, ప్రభుత్వ మద్యం దుకాణాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. డిప్యూటి తహసీల్దార్ జయసింహా, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ రామక్రిష్ణ, పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ గాయిత్రి, జీఎస్టిఓ హేమంత్‌కుమార్ పాల్గొన్నారు.

మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆదరించండి

కేవీపల్లి : ప్రజలకు మంచి చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని పీలేరు, కేవీపల్లె మండలాల పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మారేళ్ల గ్రామ పంచాయతీ పరిధిలో వివిధ గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల్లో వైఎస్సార్‌సీపీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందినట్లు తెలిపారు. రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిని మరోసారి గెలిపించి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. సంక్షేమ పథకాలు యదావిధిగా కొనసాగాలంటే మళ్ళీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావాలని, జగనన్న ముఖ్యమంత్రి కావాలని తెలిపారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, యూత్ కన్వీనర్ గజ్జెల శీన్‌రెడ్డి, సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ రెడ్డిమోహన్‌రెడ్డి, నాయకులు వాసయ్య, శ్రీనాథరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, యర్రమరెడ్డి, ఆనందరెడ్డి, పరుశురామ్, నరసింహారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రెడ్డెప్పరెడ్డి, వినీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుపై ఓటువవేసి గెలిపించండి

కురబలకోట : ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని పెద్దిరెడ్డి కవితమ్మ కోరారు. కురబలకోట మండలం మట్లివారిపల్లె, దాదంవారిపల్లె సచివాలయాల పరిధిలో మంగళవారం ఆమె సర్పంచ్ సోమిరెడ్డి, డీఆర్ ఉమాపతిరెడ్డి, వైస్ ఎంపీపీ ఎన్వీ ఆర్, ఎంపీటీసీ డీఆర్. నిర్మల, విశ్వేశ్వరరెడ్డి, కనకదుర్గ, వైఎస్సార్ సీపీ నాయకులు వేపలపల్లె మధు, రమేష్‌రెడ్డి, ఆర్బీకే చైర్మన్ శివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండుటెండలను సైతం లెక్క చేయకుండా మారుమూల గ్రామాలను సైతం తిరిగి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని గుర్తు చేసుకొని ప్రజలంతా అండగా నిలవాలన్నారు. పేదల బతుకులు మార్చిన సీఎం జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఆవశ్యకత ఉందన్నారు. సింగిల్ విండో డైరెక్టర్ జి. అరుణమ్మ, జెడ్పీటీసీ బైసాని జ్యోతి, ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ బి. దస్తగిరి, జేసీఎస్ కన్వీనర్ ఆర్సీ ఈశ్వర్‌రెడ్డి, సర్పంచ్ నీలోఫర్, ముత్ర దాము, ఎంపీటీసీ ఆనందరెడ్డి, మేకల సురేంద్రరెడ్డి, రెడ్డికుమారి, పద్మ, రాధ, కృష్ణారెడ్డి, సుధీర్ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాగరాజరెడ్డి, అర్జున్‌రెడ్డి, బి. రాజశేఖర్, హసన్‌వల్లీ, యాసాన్, కరీముల్లా, మూలింటి రాజేష్ రెడ్డి, శెట్టి భానుప్రకాష్, డి. రియాసత్ అలీఖాన్, అయూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.



కలకడ : ప్రచారానికి సిద్ధమైన వైఎస్సార్‌సీపీ నాయకులు

వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

పెద్దమండ్యం : సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి తనయుడు పెద్దిరెడ్డి అభినయ్‌రెడ్డి ఓటర్లను కోరారు. మండలంలోని శిద్దవరం, శివపురం పంచాయతీలలో మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. చింతమానువారిపల్లె, కోటగుట్టపల్లె, జిల్లావాండ్లపల్లె, చెరువుముందరపల్లె, గాజులపల్లె, మల్లయ్యగారిపల్లె, శిద్దవరం, బుషిరెడ్డిగారిపల్లె, గొల్లపల్లె, నారపరెడ్డిగారిపల్లె, పోరెడ్డిగారిపల్లె, శివపురం, కనకంటివారిపల్లెల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తంబళ్లపల్లె వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, రాజంపేట ఎంపి అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలను గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో శిద్దవరం విశ్వనాథరెడ్డి, ఎంపీపీ గుర్రం పూర్ణ చంద్రిక, జడ్పిటిసి పీరమ్మ, ఎండిసి అధ్యక్షుడు గుర్రం రమేష్, గ్రామ సర్పంచ్‌లు విజయకుమారి, గంగులమ్మ, ఎంపీటీసీ సభ్యులు సి రుక్మాంగధరెడ్డి, మాజీ ఎంపీపీ పి.ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మొఘల్ చాంద్‌బాషా, ఆర్‌బికే చైర్మన్ చాను, జెఎస్‌వి కన్వీనర్ కన్నపు రెడ్డెప్పరెడ్డి, నాయకులు చంద్రారెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.

బీజేపీని మట్టికరిపించడమే మైనార్టీల లక్ష్యం

కలకడ : రాష్ట్రంలో మతతత్వ బీజేపీని ఎన్నికలలో మట్టికరిపించి ఆ పార్టీతో జతకట్టిన టీడీపీని ఓడించడమే మైనార్టీల లక్ష్యం కావాలని రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్‌అహమ్మద్‌ఖాన్ అన్నారు. మంగళవారం మండలంలోని కలకడ పంచాయతీ కలకడటౌన్‌లోని జండమానువీధి, తపాలశాఖ కార్యాలయం వీధి, మహబూబ్‌నగర్, చెరువుబండవీధి, మెయిన్‌రోడ్డు, తదితర వీధులలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసి ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. టీడీపీకి ఓటు వేస్తే బీజేపీకి ఓటు వేసినట్లే అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ పథకాలను ఇంటింటికి అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మరోమారు అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, మండల కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, సింగల్‌విండోఅధ్యక్షులు వెంకట్రమణరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ముబారక్, సద్దాం హుస్సేన్, షావత్‌అల్లీఖాన్, కెఎస్‌మస్తాన్, జిలానీ, కుమార్‌రెడ్డి, అన్సర్‌బాషా, మహబూబ్‌బాషా, సుల్తానీ, కరీముల్లా, సలీం పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎంపీ విజయం మన అందరి బాధ్యత

కలకడ : వైఎస్సార్ సీపీ పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిని, రాజంపేట పార్లమెంటు సభ్యులుగా పివిమిథున్‌రెడ్డి విజయం మన అందరి బాధ్యతగా తీసుకోవాలని కలికిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బరకం రవికుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం గుడిబండ పంచాయతీలోని గుడిబండ, గోళ్ళపల్లె, యల్లంగుడిబండ, తెట్టు గ్రామాలనుంచి వైఎస్సార్ సీపీలో చేరిన వారు రవికుమార్‌రెడ్డి వెంట నడుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటప్రసాద్‌రెడ్డి, నాయకులు అన్నారెడ్డి, నాగేంద్రరెడ్డి, ఉపసర్పంచ్ నరసింహులు, రమణయ్య, బలరాం, భాస్కర్, రెడ్డెప్ప, సుధాకర, ప్రభాకర్‌నాయుడు, రవీంద్రాచారి, శివయ్య, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.



కేవీపల్లె : ఎన్నికల ప్రచారంలో పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, జి.వి. శ్రీనాథరెడ్డి



కురబలకోట : మట్లివారిపల్లె గ్రామంలో పెద్దిరెడ్డి కవితమ్మ ప్రచారం



పెద్దమండ్యం: కోటగుట్టపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న పెద్దిరెడ్డి అభినయ్‌రెడ్డి



కలకడ: ఫ్యాన్ గుర్తుకు ఓటు అభ్యర్థిస్తున్న డాక్టర్ ఇక్బాల్ అహమ్మద్‌ఖాన్

నేడు నిసార్‌అహ్మద్ నామినేషన్



మదనపల్లె : వైఎస్సార్ సీపీ మదనపల్లె ఎమ్మెల్యే అభ్యర్థిగా నిసార్‌అహ్మద్ బుధవారం రెండవ సెట్ నామినేషన్ వేయనున్నారు. ఈమేరకు పార్టీ కార్యాలయం నుంచి మంగళవారం ఒక ప్రకటన విడుదలైంది. నామినేషన్ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్.దేశాయ్‌తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్‌రెడ్డి, ఏపీఎండీసీ చైర్‌పర్సన్ షమీంఅస్లాం తదితరులు హాజరు కానున్నారు. ఉదయం 9 గంటలకు బెంగళూరు బస్టాండ్ నుంచి టౌన్‌బ్యాంక్ సర్కిల్ మీదుగా చిత్తూరు బస్టాండ్ వరకు ర్యాలీ జరుగుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్ తెలిపారు. నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఎమ్మెల్యే చింతల నామినేషన్‌కు తరలిరండి

కలకడ : పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి నామినేషన్‌కు మండలం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు, నాయకులు తరలిరావాలని ఎంపీపీ శ్రీదేవి, కలికిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవికుమార్‌రెడ్డి కోరారు. మంగళవారం కలకడ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ గురువారం ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే అభ్యర్థిగా చింతల రామచంద్రారెడ్డి పీలేరులో నామినేషన్ వేస్తారన్నారు. కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు వెంకట్రమణరెడ్డి, నడిమిచెర్ల సర్పంచ్ నల్లమ్మనరసింహారెడ్డి, నాయకులు రవికుమార్, బాబురెడ్డి, యల్లయ్య, మాతంగ, తదితరులు పాల్గొన్నారు.

'పది' టాపర్‌కు గురుకుల రాష్ట్ర కార్యదర్శి అభినందన

మదనపల్లె సిటీ : పదో తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన మదనపల్లె బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థిని ఎం.ధోనికను అంబేద్కర్ గురుకుల పాఠశాల రాష్ట్ర కార్యదర్శి ఎం.మహేష్‌కుమార్ అభినందించారు. మంగళవారం విజయవాడ గురుకుల విద్యాలయాల రాష్ట్ర కార్యాలయంలో ధోనికకు 594 మార్కులు సాధించడంతో విద్యార్థినితో పాటు తల్లిని అభినందించి ప్రశంసాపత్రం అందజేశారు. పాఠశాలకు మంచి పేరు తెచ్చి రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చారని ప్రశంసించారు. గురుకుల ప్రిన్సిపాల్, అధ్యాపకుల కృషిని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వసుంధరాదేవి పాల్గొన్నారు.

కనుల పండువగా బ్రహ్మ రథోత్సవం



పెద్దతిప్పసముద్రం : రథాన్ని లాగుతున్న భక్తులు



గుర్రంకొండ: రథంపై స్వామివారు

పెద్దతిప్పసముద్రం : మండలంలోని కందుకూరులో మంగళవారం శ్రీ పట్టాభిరాముల వారి బ్రహ్మ రథోత్సవ కార్యక్రమం కనుల పండువగా జరిగింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలో నాలుగు రోజుల పాటు పలు పూజలు, అభిషేకాలు, హోమాలు, స్వామి వారి కళ్యాణోత్సవం, గరుడ ప్రభ, చంద్రప్రభ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చారణలు, రామనామ, గోవింద నామ స్మరణలతో ఆలయ ప్రాంగణం హోరెత్తింది. రథోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. రథానికి ప్రత్యేక పుష్పాలతో సుందరంగా అలంకరించారు. సీతారాముల ఉత్సవ మూర్తులను రథంపై ఊరేగించారు.

సర్వాంగ సుందరుడైన శ్రీరామచంద్రమూర్తి రథంలో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. గ్రామానికి చెందిన పలువురు భక్తులకు తాగునీరు, పానకాలు పంపిణీ చేశారు.

నేడు వసంతోత్సవం :

బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం వసంతోత్సవం, పార్వేటోత్సవం, శయనోత్సవం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ వంశపార్య ధర్మకర్త కరణం ప్రకాష్‌రావ్ పేర్కొన్నారు.

గుర్రంకొండలో..

గుర్రంకొండ : మండలంలోన రామాపురం గ్రామంలో వెలసిన శ్రీ జ్ఞానాభిరామస్వామి వారి రథోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. స్వామివారి బ్రహోత్సవాల్లో భాగంగా మంగళవారం వేకువజామునే స్వామివారికి గరుడోత్సవం నిర్వహించారు. అనంతరం రంగురంగుల పుష్పాలతో అందంగా అలంకరించిన స్వామివారి రథంపై స్వామి సతీసమేతంగా కొలువుదీరారు. రామనామస్మరణతో రథోత్సవం కనులపండువగా గ్రామపురవీధుల గుండా సాగింది. రథోత్సవంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొని స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహించారు.

వలంటీర్ల రాజీనామా

పెద్దతిప్పసముద్రం : మండలంలోని సంపతికోట గ్రామ సచివాలయ పరిధిలో పని చేస్తున్న ఎనిమిది గ్రామ వలంటీర్లు మంగళవారం ఎంపీడీఓ బ్రహ్మానందరెడ్డికి రాజీనామా పత్రాలను అందజేశారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తమపై చేసిన అనుచిత వ్యాఖ్యల కారణంగా తామంతా రాజీనామా చేసామని వలంటీర్లు పేర్కొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ట

పెద్దమండ్యం : మండలంలోని కలిచెర్ల పాపిరెడ్డి చెరువు వద్ద ఎంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మంగళవారం వైభవంగా నిర్వహించారు. సింగిల్ విండో అధ్యక్షుడు కడవ సుధాహరరెడ్డి ఇక్కడ పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట ఏర్పాటు చేశారు. ఉదయం శ్రీ గరుడపూజ యంత్ర ప్రతిష్ట, ప్రధాన హోమములు విగ్రహ ప్రాణ ప్రతిష్ట, దేను దర్పణ జ్వాల దర్శనం, మహాపూర్ణాహుతి, కుంభాషికేం, మహానైవేద్యం, మహాదాశీర్వచనము వేదపండితులు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

30 లీటర్ల సారా స్వాధీనం

పీలేరు రూరల్ : మండలంలో 30 లీటర్ల సారా, ద్విచక్రవాహనంతో సహా నిందితుడ్ని అరెస్ట్ చేసినట్లు స్పెషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిఐ శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. మంగళవారం మండలంలోని గూడరేవుపల్లె వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ద్విచక్రవాహనం నడిపుతున్న ఓవ్యక్తి సారాతో సహ పట్టుపడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి. కెవిపల్లె మండలం జిళ్లెల్లమంద పెద్ద తాండాకు చెందిన బుక్కే ప్రకాష్‌నాయక్ అనే వ్యక్తి జిళ్లెల్ల మంద నుంచి ద్విచక్ర వాహనంలో 30 లీటర్ల సారా పీలేరుకు తరలిస్తుండగా పట్టుబడ్డాడు. ఆతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట ఎస్ఐ లక్ష్మీనరసయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే ఆశయం

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి



ఓటర్లను అభ్యర్థిస్తున్న పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

తంబళ్లపల్లె : రాష్ట్రంలో తంబళ్లపల్లె నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే తన ఆశయం. సంక్షేమ పాలన కావాలంటే మరోసారి జగనన్నను సీఎంగా చేసుకోవాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం మండలంలోని రేణుమాకులపల్లె, ఎద్దులవారిపల్లె పంచాయతీలలో సర్పంచులు మహ్మద్‌అలీ, రెడ్డినారాయణ, ఎంపీటీసీ సభ్యులు మహేష్‌ల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగింది. ప్రతి ఇంటికీ కులమతాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్‌సీపీదే అన్నారు. నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి మరోమారు పార్టీని అధికారంలోకి తేవడం అందరి బాధ్యతగా గుర్తించాలన్నారు. కరపత్రాలు పంచుతూ ఎంపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యేగా తనకు ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. గతంలో ప్రజలు ఇచ్చిన మెజార్టీతో తంబళ్లపల్లెను జగన్ గుర్తించి ప్రత్యేక దృష్టితో నిధులు ఇవ్వడంతో ఇంత అభివృద్ధి చేసుకున్నామన్నారు. దండువారిపల్లెలో నిర్మల, శివయ్య దంపతుల కుమారుడు విష్ణువర్ధన్ డిగ్రీ పూర్తిచేసి రోడ్డు ప్రమాదంలో మూడేళ్లక్రితం తీవ్రంగా గాయపడ్డాడు. నడవలేని స్థితిలో ఉన్న అతడికి సాయం చేస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్రపద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్, మండల ప్రత్యేక ఆహ్వానితులు చినరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ భార్గవ్‌రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, కో-ఆప్షన్‌సభ్యులు జమాల్‌బాషా, నాయకులు రవిశంకర్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, ప్రకాష్, వెంకటరెడ్డి, నరసింహారెడ్డి, కరీముల్లా, సాంబశివారెడ్డి, చలపతినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం చూసి వైఎస్సార్‌సీపీని గెలిపించండి

కలికిరి : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ సంక్షేమాన్ని చూసి ప్రజలు మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే సోదరుడు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు చింతల శివానందరెడ్డి కోరారు. మండలంలోని గుండ్లూరు గ్రామం ఈతమాను వడ్డిపల్లి, అద్దవారిపల్లి గ్రామాల్లో ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హాయాంలో పేదల జీవన ప్రమాణాలు ఎంతో మెరుగుపడ్డాయని, ప్రతి కుటుంబానికి సంక్షేమం చేకూరిందన్నారు. ఇచ్చిన హామీ మేరకు సంక్షేమం అమలు చేసిన చూపిన ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికే దక్కిందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవకే అంకితమైన పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలను ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటా అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ కరపత్రాలను అందచేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌కుమార్‌రెడ్డి, నాయకులు మురళీనాథరెడ్డి, గంగయ్య, రిజ్వానుల్లా, ప్రదీప్‌కుమార్‌రెడ్డి, శివాజీ, ఇస్తియాక్, ఇనాముల్లా తదితరులు పాల్గొన్నారు.



అద్దవారిపల్లిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న చింతల శివానందరెడ్డి